

# నవభూమి హైదరాబాద్

21 నవంబర్,2024 గురువారం | పేజీలు:9

www.epaper.navabhoomi.in


# పేలిన రియాక్టర్

## ఒక కార్మికుని మృతి..మరో ముగ్గురికి తీవ్రగాయాలు

- జీడిమెట్ల అరోరా రసాయన పరిశ్రమలో పేలిన రియాక్టర్
- అనిల్ అనే కార్మికుడు మృతి చెందగా, మరో ముగ్గురి పరిస్థితి విషమం
- సూరారం పోలీసులపై ఫైర్ సిబ్బంది ఆగ్రహం
- మృతుని బంధువులు పరిశ్రమ ఆందోళన..ఉద్రిక్తత











**కుత్బుల్లాపూర్ – నవభూమిప్రతినిధి:** జీడిమెట్ల అరోరా పరిశ్రమ లో రియాక్టర్‌లో కెమికల్ మిక్స్ చేస్తుండగా అగ్ని ప్రమాదం.జరిగింది. సూరారం కు చెందిన కార్మికుడు అనిల్ మృతి. మరో ముగ్గురు కార్మికుల పరిస్థితి విషమం. ఈ ప్రమాదంలో సూరారం కు చెందిన కార్మికుడు అనిల్ కుమార్ మృతి చెందగా,మరో ముగ్గురు కార్మికులకు తీవ్రగాయాల య్యాయి.. గాయపడిన కార్మికులను సికింద్రాబాద్ యశోద హాస్పిటల్ కు గుట్టు చప్పుడు కాకుండా తరలించారు. ఆ తర్వాత బందువులకు సమాచారమిచ్చారు.కంపెనీ దగ్గరకు చేరుకున్న భాదిత బందువు లకు సమాచారం ఇవ్వడం లేదు. సంఘటన స్థలానికి చేరుకున్న మృతుని బందువుల రాక తో అక్కడ స్వల్ప ఉద్రిక్తత నెలకొంది..సూరారం పోలీసులు ఫైర్ సిబ్బంది ఎందుకు సమాచారం ఇవ్వలేదని యాజమాన్యం ను ప్రశ్నించారు..కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు సూరారం పోలీసులు

## బంగారం పెట్టుబడుల పేరుతో రూ.300 కోట్లకు పైగా టోకరా

- ముఠాలోని 8 మంది అరెస్టు
- బై బ్యాక్ ఓవెన్ ప్లాట్ స్కీమ్‌లో భాగంగా రూ.8 లక్షల పెట్టుబడితో 2 గుంటల జాగా..నెలకు 4శాతం వడ్డీ,25 నెలల పాటు రూ.32 వేలు పొందే అవకాశం
- గోల్డ్ చిట్స్ స్కీమ్ కింద రూ.5 లక్షలు పెట్టుబడి పెడితే నెలకు రూ. 15వేలు,
- గడువు ముగిశాక మొత్తం రూ.8 లక్షలు చెల్లిసామని నమ్మించారు.
- 3600 మంది నుంచి రూ.300 కోట్లకు పైగా వసూలు

**కూకట్‌పల్లి, నవంబర్ 20, (నవభూమి ప్రతినిధి) :** వివిధ బై బ్యాక్ స్కీమ్స్ బంగారంపై పెట్టుబడులు పెట్టి బారీగా లబ్ది పొందొచ్చని అందినంత దండుకుని రూ.300 కోట్ల కుపైగా టోకరా వేసి మోసగించిన ముఠా లోని ఎనిమిది మందిని సైబరాబాద్ ఆర్థిక నేరాల పరిశోధన విభాగం (ఈఓడబ్ల్యూ) పోలీసులు అరెస్టు చేశారు. ఈఓడబ్ల్యూ డీసీపీ కె ప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం.. కూకట్ పల్లికి చెందిన కలిదిండి పవన్ కుమార్ ఎం. ఎస్ 12 వెల్త్ క్యాపిటల్ సర్వీస్ ప్రైవేట్ లిమి టెడ్ పేరుతో ఓ సంస్థ ప్రారంభించారు. రావుల సత్యనారాయణ, బి.హరికృష్ణ, వల్లూరు బాస్కర్ రెడ్డి, పగడాల రవి కుమార్ రెడ్డి, కొల్లాటి జ్యోతి, కె. మౌనిక, కర్నుల లావణ్యలతో పవన కుమార్ ఒక ముఠా ఏర్పాటు చేశారు. బై బ్యాక్ ఓవెన్ ప్లాట్ స్కీమ్‌లో భాగంగా రూ.8 లక్షల పెట్టుబడితో రెండు గుంటల జాగాను కొనుగోలు చేయడం ద్వారా నెలకు 4శాతం వడ్డీ పొందవచ్చని, 25 నెలల పాటు రూ.32 వేలు పొందొచ్చని నమ్మించి అనేక మందిని చేర్పించారు. డబుల్ గోల్డ్ స్కీము పేరిట పెట్టుబడి పెడితే ఏడాది తర్వాత దానికి రెట్టింపు బంగారం అందజేస్తామని నమ్మిస్తారు. ఇందుకు బాండ్లు ఇస్తారు. గోల్డ్ చిట్స్ స్కీమ్ కింద రూ.5 లక్షలు పెట్టుబడి పెడితే నెలకు రూ. 15వేలు, గడువు ముగిశాక మొత్తం రూ.8 లక్షలు చెల్లిసామని పేర్కొంటారు. ఇలా 3600 మంది నుంచి రూ.300 కోట్లకు పైగా వసూలు చేశారు. కె పి హెచ్ కాలనీకి చెందిన హరికంట అనే బాధితుడు ఈఓడబ్ల్యూ పోలీసులను ఆశ్రయించగా.. దర్యాప్తు చేపట్టిన పోలీసులు శుక్రవారం నిందితులను అరెస్టు చేశారు.

### బాలుడిపై లైంగిక దాడికి యత్నం

**కూకట్ పల్లి, నవంబర్ 20, (నవభూమి ప్రతినిధి) :** ఓ బాలుడిపై లైంగిక దాడికి యత్నించిన సంఘటన కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..కూకట్ పల్లి వివేకానందనగర్ లో ఓ పండ్ల వ్యాపారి ఓ బాలుడిపై లైంగిక దాడికి యత్నించాడు. దీంతో బాలుడు కేకలు వేయడంతో స్థానికులు అప్రమత్తమై పండ్ల వ్యాపారిని బంధించి పోలీసులకు సమాచారం అందించారు. దీంతో ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు పండ్ల వ్యాపారిని అదుపులోకి తీసుకున్నారు.

## సాఫ్ట్ వేర్ ఉద్యోగి ఆత్మహత్య

### మైండ్ స్పేస్ 13వ అంతస్తు నుంచి దూకి మృతి

**శేరిలింగంపల్లి–నవభూమి ప్రతినిధి, నవంబర్ 20:** హైటెక్ సిటీ ప్రాంతంలోని మైండ్ స్పేస్ లో విషాదం నెలకొంది. ఓ సాఫ్ట్ వేర్ ఉద్యోగి 13వ అంతస్తు నుంచి దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ దుర్ఘటన సైబరాబాద్ కమీషనరేట్ లోని మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పూర్తి వివరాలిలా ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, గుంటూరు జిల్లా, అమరావతి మండలం, నెమలికలన్ గ్రామానికి చెందిన వంగ నవీన్ రెడ్డి (24) సాఫ్ట్ వేర్ ఉద్యోగం చేస్తున్నాడు. మాదాపూర్ లోని మైండ్ స్పేస్ లో గల బిల్డింగ్ నెంబర్ 12సిలో ఉన్న ఎన్సీఆర్ వోయిక్స్ కంపెనీలోని 13వ అంతస్తు నుంచి బుధవారం రాత్రి 8 గంటల సమయంలో కిందకు దూకాడు. తల పగిలి తీవ్ర రక్తస్రావం కావడంతో అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. ఆత్మహత్యకు గల కారణాలను పోలీసులు ఆరా తీస్తున్నారు. మాదాపూర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



## గచ్చిబౌలిలో పక్కకు ఒరిగిన భవనం కూల్చివేత





- సిద్దిక్‌నగర్‌లో తృటిలో తప్పిన పెను ప్రమాదం
- పక్క ప్లాట్‌లో గుంతలు తవ్వడంతో నిర్మాణానికి పగుళ్లు
- భయంతో మూడో అంతస్తు నుంచి దూకిన వ్యక్తికి గాయాలు
- పరిశీలించిన ఎమ్మెల్యే, కార్పొరేటర్, జోనల్ కమీషనర్
- పక్క ప్లాట్ యజమాని యాసిన్ ఖాన్‌పై కేసు నమోదు

# చుక్కా రామయ్యకి ఆయన నివాసంలో జన్మదిన శుభాకాంక్షలు



**హైదరాబాద్ నవంబర్ 20 , నవ భూమి ప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి బుధవారం ఉదయం ప్రముఖ విద్యావేత్త, పూర్వ ఎమ్మెల్సీ డాక్టర్ చుక్కా రామయ్య కి ఆయన నివాసంలో జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# వేములవాడకు చేరుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**హైదరాబాద్, సెప్టెంబర్ 20, నవభూమి ప్రతినిధి:** లిపుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికిన మంత్రులు పొన్నం ప్రభాకర్, దుద్దిల్ల శ్రీధర్ బాబు, తుమ్మల నాగేశ్వరరావు, కొండా సురేఖ, ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఎమ్మెల్యే లు మేడిపల్లి సత్యం , కవంపల్లి సత్యనారాయణ మక్కాన్ సింగ్ రాజ్ ఠాకుర్, జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అట్లూరి లక్ష్మణ్,డిజిపి జితేందర్, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ అఖిల్ మహాజన్‌లి

# ఇందిరమ్మ ఇండ్ల పనులకు భూమి పూజ



**హైదరాబాద్, సెప్టెంబర్ 20, నవ భూమి ప్రతినిధి:**రూ.50 కోట్లతో చేపట్టే నూలు డిపో నిర్మాణ పనులకు శ్రీకారం రూ. 45 కోట్లతో చేపట్టే మూల వాగు బ్రిడ్జి నుంచి దేవస్థానం వరకు రోడ్డు విస్తరణ పనులకు శంకుస్థాపన చేశారు రూ. 166 కోట్లతో చేపట్టే వైద్య కళాశాల, హాస్టల్ బ్లాక్ నిర్మాణ పనులకు భూమి పూజ చేశారురూ.35 కోట్లతో చేపట్టే అన్నదానం సత్రం నిర్మాణ పనులు ప్రారంభించారు రూ. 52 కోట్లతో కొనరావుపేట మండలంలో చేపట్టే హై లెవెల్ బ్రిడ్జి పనులు , రూ. 3 కోట్లతో నిర్మించే డ్రైన్ పనులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు మేడిపల్లి మండలంలో జూనియర్ కళాశాల రుద్రంగి మండల కేంద్రంలో అడ్వాన్స్ టెక్నాలజీ కేంద్రానికి శంకుస్థాపన చేశారు సిరిసిల్ల లో రూ. 26 కోట్లతో నిర్మించిన ఎస్పీ కార్యాలయ భవనం, వేములవాడలో రూ. కోటి 45 లక్షలతో నిర్మించిన జిల్లా గ్రంథాలయ భవనం, రూ. 4 కోట్ల 80 లక్షలతో నిర్మించిన వర్కింగ్ ఉమెన్ హాస్టల్ భవనాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు.

# వేములవాడను అభివృద్ధి చేస్తా: సీఎంరేవంత్ రెడ్డి












**హైదరాబాద్, సెప్టెంబర్ 20, నవభూమి ప్రతినిధి:** ఆనాడు పాదయాత్రలో భాగంగా వేములవాడ రాజన్నను దర్శించుకుని మాట ఇచ్చాఇందిరమ్మ రాజ్యంలో వేములవాడను అభివృద్ధి చేసుకుంటున్నాంమిడ్ మానేరు ముంపు బాధితుల సమస్యలను పరిష్కరిస్తామని ఆనాడే మాట ఇచ్చాం..కలికోట సూరమ్మ ప్రాజెక్టును పూర్తి చేస్తామని పాదయాత్రలో చెప్పాం..కాంగ్రెస్ హయాంలో మొదలు పెట్టిన ప్రాజెక్టులు కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే పూర్తవుతాయని ఆనాడే చెప్పా..ఈ ప్రాంతంలో అసంపూర్తిగా ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం..నవంబర్ 30లోగా జిల్లాలో అసంపూర్తిగా ఉన్న ప్రాజెక్టులపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సమీక్ష చేస్తారు.దేశానికి దశ-దిశ సూచించిన నేత పీవీ పుట్టిన గడ్డ కరీంనగర్..తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేస్తామని ఈ కరీంనగర్ గడ్డపై నుంచే సోనియమ్మ మాట ఇచ్చారు.ఇచ్చిన మాటకు కట్టుబడి తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేశారు.కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే ఎంత త్యాగానికైనా సిద్ధమవుతుందని సోనియమ్మ నిరూపించారు.కరీంనగర్ నగర్ లో బీజేపీని గెలిపిస్తే జిల్లాకు ఏం ఒరిగింది?కరీంనగర్ అభివృద్ధి కోసం పార్లమెంట్ లో ప్రశ్నించారా? జిల్లా అభివృద్ధికి చిల్లి గవ్వ తెచ్చారా..?అలా చేసి ఉంటే జిల్లాలో సాగు నీటి ప్రాజెక్టులు అసంపూర్తిగా మిగిలేవా?పదేళ్లలో 20లక్షల కోట్లు ఖర్చు చేసిన కేసీఆర్.. 100 కోట్లతో వేములవాడ ఆలయ అభివృద్ధి ఎందుకు చేయలేదు?ప్యాకేజీ 9 ఎందుకు పూర్తి చేయలేదు?గల్ఫ్ కార్మికుల కోసం గల్ఫ్ బోర్డ్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఆలోచన చేస్తోంది, ప్రమాదవశాత్తు మరణించిన గల్ఫ్ కార్మికులకు రూ.5లక్షల ప్రమాదబీమా అందిస్తున్నాం.కేసీఆర్ పదేళ్లలో చేయలేని పనులను మేం పది నెలల్లో చేసి చూపించాం.ఏలేశ్వరం పోయినా శనేశ్వరం వదలలేదన్నట్లు.. వాళ్లను ఓడించినా వాళ్ల తీరు మమారలేదు.పార్లమెంట్ ఎన్నికల్లో సున్నా వచ్చింది.. ఇప్పుడు వాళ్ల వేషాలు చూస్తోంటే వాళ్ల మెదడు కూడా పోయినట్టుందిపదేళ్లు ఏం వెలగబెట్టారని.. పదినెలల్లో మనల్ని దిగి పొమ్మంటున్నారు..?మీ నొప్పికి మా కార్యకర్తలకు మందు ఎక్కడ పెట్టాలో తెలుసు..రుమాఫీపై దుష్ప్రచారం చేసున్న మీకు .. ధైర్యం ఉంటే నిజాన్ని ఎదుర్కొనే సత్తా ఉంటే అసెంబ్లీకి రా...మా వ్యవసాయ శాఖ మంత్రి సమాధానం చెబుతారు.పది నెలల్లో 50వేల ఉద్యోగాలు ఇచ్చాం.. లెక్క కట్టి చూపిస్తా..ఒక్క తల తగ్గినా నేను క్షమాపణ చెప్పేందుకు సిద్ధంగా ఉన్నా..మీ పదేళ్ల పాలనలో ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారో... మా పదినెలల పాలనలో ఎన్ని ఉద్యోగాలు ఇచ్చామో చర్చకు పెడదాంరా..ఆనాడు వరి వేసుకుంటే ఉరే అని చెప్పిన చరిత్ర కేసీఆర్ ది.కానీ ఇప్పుడు 66 లక్షల 1కోటి 53లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం పండింది.ఆయన కట్టిన కాళేశ్వరం కుంగిపోయినా... ఒక్క చుక్క కాళేశ్వరం నీళ్లు లేకుండా 1కోటి 53లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం పండింది.పదేళ్లలో కేసీఆర్ ప్రాజెక్టుల కోసం 1లక్ష 23 వేల కోట్లు ఖర్చు చేశారు.ఏ ప్రాజెక్టునైనా పూర్తిచేశారా? ప్రజలకు నీళ్లు ఇచ్చామని చెప్పగలరా?రంగనాయక్ సాగర్ కోసం సేకరించిన భూముల్లో హరీశ్ రావు ఫామ్ హౌస్ కట్టుకున్నారు.అన్ని లెక్కలు తీస్తాం.. అన్నీ బయటకు తీస్తాం..కొండపోచమ్మ సాగర్ కట్టింది కేసీఆర్ ఫామ్ హౌస్ కు నీళ్లు తీసుకెళ్లేందుకేబావ కళ్లల్లో ఆనందం చూడటానికి బామ్మర్ది డ్రగ్స్ తీసుకున్నా పట్టుకోవద్దట...పేదలకు ఒక చట్టం నీకో చట్టమా?

ముఖ్యమంత్రిగా నా నియోజకవర్గ ప్రజలకు నీళ్లు ఇచ్చేందుకు నారాయనపేట్ కొడంగల్ ఎత్తిపోతల పూర్తి చేద్దామంటే కాళ్లల్లో కట్టెలు పెడుతున్నరుపరిశ్రమలు తెస్తే మా ప్రాంతానికి ఉద్యోగాలు వస్తాయని అనుకుంటే భూసేకరణ జరగకుండా అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారు..కొంత మంది రౌడీ మూకలను తయారు చేసి అధికారులపై దాడి చేశారు..పైగా కేసులు పెట్టారని అంటున్నారు.నీ కొడుకు.. నీ అల్లుడు భాషను మీరు సమర్థిస్తారా కేసీఆర్.తెలంగాణలో పరిశ్రమలు పెట్టోద్దా.. మా పిల్లలకు ఉద్యోగాలు రావొద్దా?పదేళ్లు పాలించిన మీరు భూసేకరణ చేయలేదా?కొండమ్మ పోచమ్మ సాగర్ లో భూములు గుంజుకున్న చరిత్ర మీది..కొడంగల్ లో భూసేకరణ చేస్తే మీకు కడుపుమంట దేనికి?కొడంగల్ అంటే మీకు ఎందుకు ఇంత కక్ష..అభివృద్ధి జరగాలంటే భూసేకరణ జరగాల్సిందే.. భూములు కోల్పోయి బాధలో ఉన్న వారిని మా ప్రభుత్వం అక్కున చేర్చుకుంటుంది.. పరిహారం పెంచాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.కేటీఆర్ ఢిల్లీ కాదు చంద్రమండలం పోయి పిర్యాదు చేసుకున్నా సరే... చేసిన కుట్రకు నువ్వు ఊచలు లెక్కబెట్టాల్సిందే...చివరగా కేసీఆర్ కు ఒక్క మాట చెబుతున్నా.. అసెంబ్లీకి రా సామి.. ఒక్కసారి రా..

# అవ్వి క్లినిక్స్ ఫర్ ఉమెన్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్- నవంబర్ 20:(నవభూమి ప్రతినిధి)** జీడిమెట్ల డివిజన్ సుచిత్ర చౌరస్తాలో నూతనంగా ఏర్పాటుచేసిన అవ్వి క్లినిక్స్ ఫర్ ఉమెన్ ను కుత్బుల్లాపూర్ హ్యాట్రిక్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రారంభించారు.ఈ సంధర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ నూతన పరిజ్ఞానం అత్యాధునిక సదుపాయాలతో ఏర్పాటుచేసిన అవ్వి క్లినిక్స్ ఫర్ ఉమెన్ ప్రేమే లక్ష్యంగా సేవయే మార్గంగా మంచి పేరును గడించాలన్నారు.ఈ కార్యక్రమంలో సూరారం కార్పొరేటర్మంత్రిసత్యనారాయణ, నదీమ్ రాయ్, సుధాకర్ గౌడ్, జ్ఞానేశ్వర్ ముదిరాజ్, సమ్మయ్య నేత, నరేందర్ రెడ్డి, ఎల్లా గౌడ్, పోలే శ్రీకాంత్, నదీమ్ రాయ్, విజయ్ హరీష్, సిద్దిక్, ఫేరోజ్, డాక్టర్లు సాయి హర్షిణి, మనోజ్ఞ, శాలిని దీక్షిత్ తదితరులు పాల్గొన్నారు.





# ఆలయాలు ఆధ్యాత్మిక ప్రశాంతతని స్తాయి : ఎమ్మెల్యే కెపి.వివేకానంద్








**కుత్బుల్లాపూర్ - నవంబర్ 20:(నవభూమి ప్రతినిధి)** కొంపల్లి మున్సిపాలిటీ పరిధి దూలపల్లిలోని శ్రీ సీతారామచంద్రస్వామి, ఈ విశాలాక్షి విశ్వేశ్వర స్వామి దేవస్థానం వద్ద నిర్వహించిన రాజగోపుర శిఖర కలశ స్తంభన పూజా మహొత్సవానికి ఎమ్మెల్యే కెపి .వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై శ్రీ విశ్వేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ పురాతన కాలంలో దేవాలయాల నిర్మాణంలో వేద పండితులు అనేక శక్తులతో స్వామివారిని ప్రతిష్టాపన చేయడం వలన ఆ పరిసర ప్రాంతాలు కూడా శక్తివంతమవుతాయని, తద్వారా మనం దేవాలయాలను సందర్శించినప్పుడు తెలియని శాంతన, మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో కొంపల్లి మున్సిపాలిటీ వైస్ చైర్మన్ గంగయ్య నాయక్, కౌన్సిలర్ డప్పు కిరణ్, సీనియర్ నాయకులు బూర్గుబావి హన్మంత్ రావు, ఆలయ కమిటీ చైర్మన్ బూర్గుబావి సత్యనారాయణ, నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పంచముఖ హనుమాన్ దేవాలయ విగ్రహ ప్రతిష్ఠాపనలో పాల్గొన్న ఎమ్మెల్యే కెపి.వివేకానంద్







**కుత్బుల్లాపూర్-నవంబర్ 20: ( నవభూమి ప్రతినిధి)**గాజుల రామారం డివిజన్ బతుకమ్మ బండలో పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ 108 వైరాగ్య శిఖామణి అవధూత గిరి మహారాజ్ ల పర్యవేక్షణలో నిర్వహించిన పంచముఖ హనుమాన్ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ పంచముఖ హనుమాన్ దీవెనలతో ప్రజలంతా పూర్తి ఆరోగ్యంతో అష్టైశ్వర్యాలతో తులతూగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాక్స్ డైరెక్టర్ పరిశే శ్రీనివాస్ యాదవ్, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, ఇబ్రహీం, సుంకరి చందు, ఇమ్రాన్ బేగ్, సాయిబాబా, హమీద్, విఠల్, మల్లేష్, ఆసిఫ్, రంజాన్, గోవర్ధన్ రెడ్డి, జునైద్, ప్రసాద్, ఆలయ కమిటీ సభ్యులు పరమేష్ స్వామి, చెట్ల వెంకటేష్, బస్తీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసేవలో ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్







**కుత్బుల్లాపూర్ - నవంబర్ 20:(నవభూమి ప్రతినిధి)** కుత్బుల్లాపూర్ లోనీ ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, ప్రజలు, నాయకులు, అభిమానులు, కార్యకర్తలు, సంక్షేమ సంఘాల సభ్యులు ఎమ్మెల్యే కేపీ.వివేకానంద ని కలిసి పలు ఆహ్వాన పత్రికలు అందజేయగా సానుకూలంగా స్పందించారు.

# శ్రీ సీతారామ చంద్ర స్వామి, శ్రీ విశాలాక్షి విశ్వేశ్వర స్వామి రాజగోపురం ప్రారంభోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే, కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్-నవంబర్ 20:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం: కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని దూలపల్లి లో శ్రీ సీతారామ చంద్ర స్వామి శ్రీ విశాలాక్షి విశ్వేశ్వర స్వామి ఆలయంలో నూతనంగా ప్రతిష్టించిన రాజగోపురం ప్రారంభోత్సవానికి మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై, స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి ఊరేగింపులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దైవారాధనతోనే మానసిక ప్రశాంతత కలుగుతుందని, ఆ సీతారామచంద్ర స్వామి యొక్క ఆశీస్సులు చల్లని దీవెనలు ప్రజలందరిపై ఉండాలని కోరుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు శ్రీశైలం గౌడ్ ని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బూర్గుబావి హనుమంతరావు, బూర్గుబావి సత్యనారాయణ, బి శివకుమార్, డప్పు నరేందర్ ఆలయ కమిటీ సభ్యులు స్థానిక నాయకులు ప్రజలు భక్తులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వివిధ కుల సంఘాల పెద్దలు కార్తీక మాస కార్తీకమాస మన భోజన మహొత్సవానికి ఆహ్వానాలు అందజేశారు

# రాజా గోపుర శిఖర కలశ స్థాపన పూజా కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ శంభీపూర్ రాజ్







**కుత్బుల్లాపూర్ - నవంబర్ 20:(నవభూమి ప్రతినిధి)**నియోజక వర్గం కొంపల్లి మున్సిపాలిటీ దూలపల్లిలో ఈరోజు నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ సీతారామచంద్రస్వామి శ్రీ విశాలాక్షి విశ్వేశ్వర స్వామి ఆలయ రాజా గోపుర శిఖర కలశస్థాపన పూజా మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలయ రాజ గోపుర ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో సంతోషం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులుబూరుగుబావిహనుమంతరావు, ఆలయ కమిటీ అధ్యక్షులు బురుగుబావి సత్యనారాయణ, కార్పొరేటర్లు మంత్రి సత్యనారాయణ, కోలుకుల జగన్, బౌరాంపేట్ పాక్స్ చైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, కొంపల్లి వైస్ చైర్మన్ గంగయ్య నాయక్, 125 డివిజన్ ప్రెసిడెంట్ విజయ రామ్ రెడ్డి, కౌన్సిలర్ డప్పు కిరణ్, నాయకులు మురళి యాదవ్, మరియు నాయకులు ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పంచముఖి హనుమాన్ దేవాలయ విగ్రహ ప్రతిష్టాపనలో పాల్గొన్న ఎమ్మెల్సీ శంభీపూర్ రాజ్

**కుత్బుల్లాపూర్- నవంబర్ 20:(నవభూమి ప్రతినిధి)**నియోజకవర్గం - గాజుల రామారం డివిజన్ బతుకమ్మ బండలో పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ 108 వైరాగ్య శిఖామణి అవధూత గిరి మహారాజ్ ల పర్యవేక్షణలో నిర్వహించిన పంచముఖ హనుమాన్ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి ఎమ్మెల్సీ శంబీపూర్ రాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారుఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంచముఖ హనుమాన్ దీవెనలతో ప్రజలంతా పూర్తి ఆరోగ్యంతో అష్టైశ్వర్యాలతో తులతూగాలని అన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కొలుకుల జగన్, మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, 125 డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు డి.విజయ్ రామ్ రెడ్డి , సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, అజయ్ ప్రసాద్ గుప్తా,సాయిబాబా, మల్లేష్, ఆసిఫ్, రంజాన్, గోవర్ధన్ రెడ్డి, ప్రసాద్, మంజుల లక్ష్మి మరియు ఆలయ కమిటీ సభ్యులు పరమేష్ స్వామి, చెట్ల వెంకటేష్, బస్తీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# పసుపులేటి సుధాకర్ మరికొందరిపై అట్రాసిటీ కేసు



**కుత్బుల్లాపూర్ - నవంబర్ 20:(నవభూమి ప్రతినిధి)** దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని త్రిపురా ల్యాండ్ మార్క్ నిర్మాణ సంస్థ అక్రమ నిర్మాణాలు దిశ దిన పత్రికలో వరుస కథనాలు ప్రచురించడంతో విచారణ చేపట్టడానికి వెళ్లిన రెవెన్యూ,ఇరిగేషన్ అధికారుల తోపాటు వార్తల సేకరణకు వెళ్లిన దిశ దిన పత్రిక రిపోర్టర్ ఆర్.మద్దయ్య పై మంగళవారం నిర్మాణ సంస్థ ప్రతినిధులు మరికొందరు భౌతిక దాడి నిర్వహించడంతోపాటు,అస్యభ్య పదజాలంతో బూతులు తిట్టడంతో నిర్మాణ సంస్థ ఎండి పసుపులేటి సుధాకర్,సంస్థ ప్రతినిధి వెంకట్ తోపాటు వంపుగూడెంకు చెందిన బాల రెడ్డి,చిన్నారెడ్డి,వంపుగూడెం భూపాల్ రెడ్డి,ప్రశాంత్ రెడ్డి మరికొందరిపై సెక్షన్ 126(2),115(2) రెడ్ విత్ 3(5),%దీ చీ ూ,3(1),(తీ)(ం)SC,ST,POA Act 2015 ప్రకారం దుండిగల్ పోలీస్ లు మంగళవారం కేసు నమోదు చేశారు,బాధితుని ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసుకున్న పోలీస్ లు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించినట్లు దుండిగల్ సిఐ పి.సతీష్ తెలిపారు,

# కొండా మోహన్ శర్మ మృతి పట్ల సంతాపం వ్యక్తం చేసిన శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం



**కుత్బుల్లాపూర్-నవంబర్ 20:(నవభూమి ప్రతినిధి)**కుత్బుల్లాపూర్ శ్రీ గాయత్రి బ్రాహ్మణ పరిషత్ వ్యవస్థాపకుడు కొండా మోహన్ శర్మ మృతి పట్ల శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు గోలపాటి కృష్ణ మోహన్ ముఖ్య సలహాదారులు రమేష్ కుమార్ సర్వేపల్లి, బ్రాహ్మణ సంఘం నాయకులకు సాయిబాబాలు బుధవారం వారి కుటుంబ సభ్యులను కలిసి ప్రగాఢ సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా గోగులపాటి కృష్ణమోహన్ మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ లో బ్రాహ్మణుల కార్తీక వనభోజనాలు అనగానే అందరికీ గుర్తుకు వచ్చే పేరు కొండా మోహన్ శర్మ పేరని అన్నారు. పుష్కరకాలంగా పంచాంగాలు ముద్రిస్తూ, బ్రాహ్మణులకు కార్తీక వనభోజనాలు నిర్వహిస్తూ, తీర్థయాత్రలు చేపడుతూ, అద్దె భవనం తీసుకొని లాభాపేక్ష లేకుండా మాస శివరాత్రులు ఆబ్దిక కార్యక్రమాలను నిర్వహిస్తూ అందరి మన్ననలు చూరవన్న కొండ మోహన్ శర్మ ఆకాల మరణం బ్రాహ్మణ సమాజానికి తీరని లోటుని ఆయన ఆవేదన వ్యక్తం చేసారు. ఆర్థికంగా వెనుకబడిన కొండా మోహన్ శర్మ కుటుంబాన్ని ఆదుకునేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు. ఆర్థిక సాయం అందజేయదలచిన వారు 9700 007653 నెంబర్కు వాట్సప్ ద్వారా సంప్రదించాలని కోరారు.

# వినతి పత్రం



**కుత్బుల్లాపూర్ -నవంబర్20:(నవభూమి ప్రతినిధి)**కోలన్ నీలా గోపాల్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసిన నిజాంపేట్, బాచుపల్లి,ప్రగతి నగర్ జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలప్రధానోపాధ్యాయులు.ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీసీ ఎస్ఆర్)కార్యకలాపాలలో భాగంగా ఆయా పాఠశాలలకు మౌలిక సదుపాయాలు అందించడం ఇతర అనుబంధ మద్దతు ప్రతిపాదనను కొరకై కృషి చేయగలరని వినతి పత్రం అందజేశారు.భాగంగా గౌరవ మేయర్ సానుకూలంగా స్పందిస్తూ మౌలిక సదుపాయాల రూప కల్పనకు,అదే విధంగా నెలకొన్న పలు సమస్యల పరిష్కారానికి ఎల్లపుడూ కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బాచుపల్లి మండల్ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ ఎంవీవీ రామకృష్ణ,ప్రగతి నగర్ హెచ్.ఎం చెన్నయ్య,సీనియం ాఉపాధ్యాయులు, పిఆర్టియు యూనియన్ సభ్యులు నర్సింహులు,సుమలత,తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి మహాపడి పూజ: బిజెపి నాయకులు భరత్ సింహ్మారెడ్డి









**కుత్బుల్లాపూర్ - నవంబర్ 20:(నవభూమి ప్రతినిధి)**వెంకటేశ్వర కాలనీ (ఈస్ట్) లో గుండా ఈశ్వర్ రాజ్ నిర్వహించిన మహాపడి పూజ మహోత్సవ కార్యక్రమం లో పాల్గొని స్వామి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.రాఘవేంద్ర కాలనీ లో దిడ్డి అభిషేక్(కన్నె స్వామి)గారు నిర్వహించిన శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి మహాపడి పూజ మహోత్సవ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా విచ్చేసి స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి.ఈ కార్యక్రమం లో ప్రవీణ్ రెడ్డి,మహేష్,చక్రి,అమర్నాథ్ రెడ్డి,శ్రీకాంత్,సందీప్ గౌడ్,మహేష్ గౌడ్,రోహిత్,ప్రణీత్ తదితరులు పాల్గొన్నారు.

# పంచముఖి ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న కొలన్ హన్మంత్ రెడ్డి





**కుత్బుల్లాపూర్-నవంబర్ 20:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం125 డివిజన్ బతుకమ్మ బండ ,దేవేందర్ నగర్లో శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి వారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేసి నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖ :సంతోషాలతో ఎల్లపుడు ఉండాలని అభయ ఆంజనేయ స్వామిని కోరిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి . ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు సీనియర్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఓక్‌వుడ్ ఇంటర్నేషనల్ స్కూల్స్ విద్యార్థులకోసం వ్యవసాయ నేలలపై ఆసక్తికర అనుభవం









**దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్-నవభూమిప్రతినిధి:** ఓక్‌వుడ్ ఇంటర్నేషనల్ స్కూల్స్ సీబీఎస్ఇ బ్రాంచ్ విద్యార్థులు ఇటీవల హైదరాబాద్ సమీపంలోని వ్యవసాయ భూములకు విద్యా ప్రయాణం చేపట్టారు. ఈ ప్రయాణంలో విద్యార్థులు సాంప్రదాయ వ్యవసాయ విధానాలు, గ్రామీణ జీవన విధానాలపై విలువైన అవగాహన పొందారు. ఈ సందర్శన, అనుభవాత్మక విద్యకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా, జాతీయ విద్యా విధానం 2020 లక్ష్యాలను, పర్యావరణ అవగాహన కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లింది. ఈ యాత్రలో విద్యార్థులు, పట్టణ ప్రాంతాల్లోని విద్యావంతుల కుటుంబాల నుండి వచ్చిన వారు, వ్యవసాయం మరియు స్థిరత్వంపై తమ అవగాహనను పెంపొందించడంలో పాల్గొన్నారు:

ౢ ఆవులు, మేకలు, దున్నపోతల పాత్రను విశదీకరించడం ద్వారా వ్యవసాయంలో వాటి స్థిరమైన పాత్రను అర్థం చేసుకోవడం.ౢ సాంప్రదాయ నీటి వ్యవస్థలను అన్వేషించడం, అందులో చెరువు బావులు మరియు హ్యాండ్‌పంపుల వంటి వాటిని చూడటం.ౢ వరిని గ్రైండ్ చేయడం, బియ్యం ఎలా ప్రాసెస్ అవుతుందో అనుభవించడం.ౢ ప్రకృతి వనరుల అద్భుతత, గ్రామీణ జీవన వైవిధ్యాన్ని అనుభవించడం. కొమటిరెడ్డి గోపాల్ రెడ్డి గారు ఈ కార్యక్రమాన్ని ప్రశంసించారు. విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు చూపించిన ఆసక్తి, అధ్యయనంలో ప్రతిభతో పాటు సాంప్రదాయ వ్యవసాయ పద్ధతులను అనుసరించి నేర్చుకునే ప్రయత్నాలను గోపాల్ రెడ్డి గారు అభినందించారు. ఇలా అనుభవాత్మక విద్యా అవకాశాలు పర్యావరణం పట్ల, సామాజిక బాధ్యత పట్ల చైతన్యాన్ని పెంపొందించడంలో ముఖ్యమైన పాత్రను నిర్వహిస్తాయని ఆయన అన్నారు. ఈ విద్యా యాత్ర %చీజు్% 2020 లక్ష్యాలకు ప్రేరణనిచ్చే విధంగా, అనుభవాత్మక మరియు చారిత్రిక అధ్యయనానికి నిదర్శనంగా నిలిచింది. తరగతి గదిలోని పాఠాలను నిజ జీవిత అనుభవాలతో అనుసంధానించడం ద్వారా విద్యార్థులు రైతులు, సాంప్రదాయ జ్ఞానం మరియు పర్యావరణం పట్ల గాఢమైన గౌరవాన్ని పొందారు. తెలంగాణ గ్రీన్ అంబాసిడర్లుగా, పర్యావరణ పరిరక్షణ మరియు అభివృద్ధి మండలి జాతీయ సలహాదారుల మార్గదర్శకంలో, విద్యార్థులు ప్రాక్టికల్ లెర్నింగ్ ప్రాముఖ్యతను ప్రతిబింబించారు. పర్యావరణ పరిరక్షణకు అంకితభావంతో తమ భాగస్వామ్యాన్ని ప్రదర్శిస్తూ, ఈ కార్యక్రమాన్ని నిర్వహించినందుకు పర్యావరణ పరిరక్షణ మండలి పాఠశాల యాజమాన్యాన్ని అభినందించింది. ఇలాంటి కార్యక్రమాలు పర్యావరణ నాయకత్వానికి త్రాగుబోతులుగా నిలుస్తాయని మండలి పేర్కొంది.

# ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం అమలును సీరియస్‌గా తీసుకోండి

**రీసెర్చ్ యూనిట్ ద్వారా అమలుపై అధ్యయనం చేయండి**

**ఇందిరమ్మ రాజ్యం సబ్ ప్లాన్ చట్టం అమలుపై స్పష్టంగా ఉంది**

**హైదరాబాద్, సెప్టెంబర్ 20, నవభూమి ప్రతినిధి:** ఎస్సీ, ఎస్టీ అభివృద్ధి నిధుల సమీక్ష సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని సీరియస్ గా తీసుకొని అమలు చేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అధికారులను ఆదేశించారు. బుధవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో ఎస్సీ, ఎస్టీ అభివృద్ధి నిధులపై 32 శాఖల పనితీరుపై సుదీర్ఘంగా సమీక్ష సమావేశం నిర్వహించారు. శాఖల వారీగా కేటాయించిన నిధులు, చేసిన ఖర్చు, గత ఎడాది ఖర్చు చేయకుండా మిగిలిపోయిన నిధులు తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎస్సీ , ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం ప్రకారం అన్ని శాఖల్లో ఒక విధానాన్ని ఏర్పాటు చేసుకోవాలని... అమలుకు సపోర్ట్ యూనిట్ ఇప్పటికే ఉంటే ఇబ్బంది లేదు, లేని పక్షంలో సపోర్ట్ యూనిట్ ఏర్పాటు చేసుకోవాలని ఈ విషయంలో నిర్లక్ష్యం చేయకూడదని తెలిపారు. అన్ని శాఖల్లో సబ్ ప్లాన్ చట్టం ప్రకారం నిధులు ఖర్చు అవుతున్నది లేనిది ఇకనుంచి ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ పర్యవేక్షిస్తారని డిప్యూటీ సీఎం తెలిపారు. సబ్ ప్లాన్ చట్టం అమలుపై సెస్ ఇప్పటివరకు సమర్పించిన నివేదికలు అధ్యయనం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆర్థిక శాఖలో ప్రత్యేకంగా రిసర్చ్ సెంటర్ ఏర్పాటుచేసి ప్రత్యేక పథకాల రూపకల్పన చేయాలన్నారు. ఎస్సీ, ఎస్టీ అభివృద్ధి నిధుల ఖర్చుపై అన్ని శాఖలు 30 రోజుల్లో నివేదిక ఇవ్వాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు కోరారు. గిరిజన తండాలకు త్రీ ఫేస్ విద్యుత్ సరఫరా కావాలన్న డిమాండ్ ఉన్న నేపథ్యంలో అధికారులు ఆ మేరకు చర్యలు చేపట్టాలన్నారు. మరో మూడు నెలల్లో ఆర్థిక సంవత్సరం ముగుస్తున్న నేపథ్యంలో.. వచ్చే ఆర్థిక సంవత్సరంలో అమలు చేసేందుకు అన్ని శాఖల అధికారులు మంచి పథకాలను సిద్ధం చేసుకుని ఆర్థిక శాఖకు నివేదిక సమర్పించాలన్నారు. ఇది ఇందిరమ్మ రాజ్యం, ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం గత కాంగ్రెస్ తి ప్రభుత్వం హయాంలోనే వచ్చింది. ఈ పథకం అమలుపై ప్రజా



ప్రభుత్వం స్పష్టంగా ఉంది. గత ప్రభుత్వ చర్యల మూలంగా పదేళ్లపాటు అర్హులైన వారు లబ్ధి పొందలేకపోయారు మీ ద్వారా ఆ వర్గాలకు చేయూతను ఇవ్వాలని కోరారు. స్పెషల్ సిఎస్ వికాస రాజ్, ప్రిన్సిపల్ సెక్రటరీ ఫైనాన్స్ సందీప్ కుమార్ సుల్తానియా, ఎస్టీ వెల్ఫేర్ సెక్రెటరీ శరత్, ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్సీ వెల్ఫేర్ శ్రీధర్, ఇరిగేషన్ సెక్రటరీ రాహుల్ బొజ్జ, సిడిఎమ్ఏ కమిషనర్ శ్రీదేవి, ఆర్టీసీ ఎండి సజ్జనార్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రైవేటు ఇంటర్, డిగ్రీ కళాశాల సమస్యల పట్ల సానుకూలత: భట్టి

**హైదరాబాద్, సెప్టెంబర్ 20, నవభూమి ప్రతినిధి:** కళాశాలల యజమానుల సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ప్రైవేటు డిగ్రీ, ఇంటర్ కళాశాలలకు సంబంధించిన వివిధ సమస్యల పట్ల ఈ ప్రభుత్వానికి అవగాహన ఉంది సానుకూలంగా స్పందిస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. బుధవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో ఉన్నత విద్యా మండలి చైర్మన్ బాలకృష్ణారెడ్డి, ప్రైవేటు కళాశాలల యజమానుల సంఘం సభ్యులతో డిప్యూటీ సీఎం సమావేశం అయ్యారు. కళాశాలల సమస్యలు ద శలవారీగా పరిష్కరిస్తామని తెలిపారు.

# జేఎన్టీయూహెచ్‌లో యోగ పురుష, మహిళా జట్ల ఎంపిక





**కూకట్‌పల్లి, నవంబర్ 20, (నవభూమి ప్రతినిధి) :** జేఎన్టీయూ హెచ్ యోగ పురుష, మహిళా జట్లను ఎంపిక చేశారు. జెఎన్టీయూహెచ్ ఇండోర్ స్టేడియంలో నూతనంగా ఏర్పాటు చేసిన యోగా హాల్ లో బుధవారం ఈ సెలక్షన్స్ సెక్రటరీ స్పోర్ట్స్ కౌన్సిల్ జెఎన్టీయూ హెచ్ యునివర్సిటీ ప్రొఫెసర్ ఎన్ఎస్ దిలీప్, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ నల్గొండ అశోక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సెక్రటరీ స్పోర్ట్స్ కౌన్సిల్ జెఎన్టీయూ హెచ్ యునివర్సిటీ ప్రొఫెసర్ ఎన్ఎస్ దిలీప్ మాట్లాడుతూ ఎంపికైన క్రీడాకారులు కైట్ యూనివర్సిటీ భువనేశ్వర్ లో డిసెంబర్ 24 నుంచి 28 వరకు జరిగే ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ టోర్నమెంట్లో పాల్గొన్నట్లు తెలిపారు. అనంతరం సెలక్షన్స్ లో హైదరాబాద్ డిస్ట్రిక్ట్ యోగా అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ జి.సురేంద్రనాథ్ పాల్గొని ఎంపికైన క్రీడాకాలను అభినందించారు.

# ఘనంగా చుక్కా రామయ్య 98వ జన్మదినోత్సవం

**హైదరాబాద్-నవభూమి:** తెలుగునేలపై విద్యారంగ వికాసానికి చుక్కాని మన లెక్కల మాస్టారు చుక్కా రామయ్య 98వ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా జరిగాయి. బుధవారం నల్లకుంట, విద్యానగర్‌లోని ఆయన స్వగృహానికి వచ్చిన ప్రముఖులు రామయ్యకు శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా తెలంగాణ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి చుక్కా రామయ్యను శాలువాతో సత్కరించారు. పూలమొక్కను అందజేసి, రామయ్యతో కేకు కట్ చేయించారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేదలకు వరం



**కూకట్‌పల్లి, నవంబర్ 20, (నవభూమి ప్రతినిధి) :** ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేదలకు వరమని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ అన్నారు. బాలానగర్ కి చెందిన మేడ చందర్ కు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద రూ.60 వేల చెక్కును కూకట్ పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ బాలానగర్ కార్యాలయం లో ఆయన అందజేశారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ పథకం పేదలకు బడుగు బలహీన వర్గాలకు ఆశా జ్యోతిలా ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య, కిట్టు, శివ చౌదరి, అరుణ్, అస్లాం, సుంకన్న, ఆది రెడ్డి, పర్వేజ్ తదితరులు పాల్గొన్నారు.


## జెఎన్ టియు హెచ్ యూనివర్సిటీ నూతన డైరెక్టర్‌గా ప్రొఫెసర్ సుష్మ బాధ్యతల స్వీకరణ

### శుభాకాంక్షలు తెలిపిన జేఎన్టీయూ విద్యార్థి సంఘాల నాయకులు



**కూకట్ పల్లి, నవంబర్ 20, (నవభూమి ప్రతినిధి) :** జెఎన్ టియుహెచ్ యూనివర్సిటీ లో నూతనంగా నియమితులైన యూజీ సీ-మాలవీయ మిషన్ టీచర్ ట్రైనింగ్ సెంటర్ (ఎంఎంటీటీసీ) డైరెక్టర్ గా ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ విభాగం ప్రొఫెసర్ ఎం. సుష్మ బుధవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ పలు విద్యార్థి సంఘాల నాయకులు, విద్యార్థులు వారి ఛాంబర్ లో కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువ తో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థి సంఘాల నాయకులు భాను ప్రకాశ్ నాయక్, శ్రీను నాయక్ మాట్లాడుతూ.. జెఎన్ టియుహెచ్ యూనివర్సిటి లో సీనియరిటీ నీ గుర్తించి డైరెక్టర్ గా నియమించిన ఇన్చార్జి వైస్ ఛాన్సలర్ బుర్ర వెంకటేశం కి, రిజిస్ట్రార్, రెక్టర్ లకు విద్యార్థి సంఘాల తరుపున, విద్యార్థుల తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు ఆదర్శ్, సన్నీ ఇమ్మానుయేల్, ప్రశాంత్, రాజేష్, విద్యార్థులు బి.తిరుపతి, ఉదయ్, ధర్మ తేజ, శ్రీరామ్, జశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీ గణపతి ఆలయంలో వడ్డేపల్లి రాజేశ్వర్‌రావు ప్రత్యేక పూజలు



**కూకట్‌పల్లి, నవంబర్ 20, (నవభూమి ప్రతినిధి) :** సంకష్ట హర చతుర్థి సందర్భంగా కూకట్ పల్లి వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని శ్రీ లక్ష్మీ గణపతి ఆలయం లో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు గురుస్వామి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా విఘ్నాలను తొలగించే వినాయుడికి ఉపవాసా దీక్షతో పంచామృత, పసుపు,కుంకుమ, చందన అభిషేకం,పుష్పార్చన, నిర్వహించారు. ఈ ప్రపంచంలోనీ సమస్త ప్రాణకోటి, మానవాళి ఎదుర్కొంటున్నటువంటి సంకటాలను హరించి అందరూ సుఖ సంతోషాలతో ఆనందంగా ఉండేలా ఆశీర్వదించాలని విఘ్నేశ్వరుని ఆయన ప్రార్థించారు. అనంతరం ఆలయానికి వచ్చినటువంటి భక్తులతో కలిసి చంద్రోదయ ప్రారంభాన్ని వీక్షించి ఉపవాస దీక్షను వారు విడిచారు.

## 23న రంగారెడ్డి జిల్లా కరాటే అసోసియేషన్ సమావేశం

**కొండాపూర్ నవభూమి :**తెలంగాణ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆదేశాల మేరకు ఈనెల 23న రంగారెడ్డి డిస్టిక్ స్పోర్ట్స్ కరాటే అసోసియేషన్ కరాటే మీటింగ్ నిర్వహిస్తున్నట్లు జిల్లా జనరల్ సెక్రెటరీ జి. శ్రీపాల్ రెడ్డి తెలిపారు .వెన్యూ - 1273 శ్రీనివాసం 4త్ ఫ్లోర్ కొండాపూర్ ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు నిర్వహించడం జరుగుతుంది కావున కరాటే మాస్టర్ లందరూ హాజరు కాగలరని కోరుతున్నాము.

## నిలోఫర్‌లో ప్రపంచ ప్రీ మెచ్యూరిటీ డే 2024 వేడుకలు











**హైదరాబాద్, సెప్టెంబర్ 20, నవభూమి ప్రతినిధి:** నిలోఫర్ ఆసుపత్రిలో ప్రపంచ ప్రీ మెచ్యూరిటీ డే 2024 వేడుకలు ఘనంగా జరిగాయి..

బుధవారం నాంపల్లి, రెడ్ హిల్స్ నిలోఫర్ ఆసుపత్రి సూపరిండెంట్ రవికుమార్ ఆధ్వర్యంలో జరిగినకార్యక్రమానికి కమిషనర్ ఆఫ్ హెల్త్ ,మెడికల్%డ%ఫ్యామిలీ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ ఆర్.వి కర్ణన్,డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ వాణి,ప్రిన్సిపాల్ ఉస్మానియా మెడికల్ కాలేజీ డాక్టర్ నరేంద్ర కుమార్ ముఖ్య అతిధులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా సూపర్ండెంట్ రవికుమార్ మాట్లాడుతూ..ప్రతి ఏటా తక్కువ బరువుతో 300 నుంచి 400 పిల్లలు పుడుతున్నారన్నారు. అలాంటివారికి ప్రైవేట్ ఆసుపత్రిలో ట్రీట్మెంట్ చేయించేందుకు పది నుంచి 15 లక్షల వరకు ఖర్చవుతుందని, నిలోఫర్ ఆసుపత్రిలో ఉచితంగా వైద్యం అందిస్తున్నట్లు తెలిపారు. ఈ సంవత్సరం 1.5 కిలోలలోపు పుట్టిన 150 మంది పిల్లలకు మెరుగైన వైద్యం అందించినట్లు తెలిపారు.నీలోఫర్లో తక్కువ బరువుతో పుట్టి వైద్యం చేయించుకున్న పిల్లల తల్లులు వారిపిల్లతో దాదాపు 40 మందికి పైగా పాల్గొన్నారు.వారు నిలోఫర్ ఆసుపత్రిలో మెరుగైన వైద్యం అందించినట్లు భావోద్వేగంతో చెప్పడంతో అందరూకంట నీరు పెట్టుకున్నారు.కార్పొరేట్ ఆసుపత్రికి దీటుగా నిలోఫర్ ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నట్టు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నియోనాటాలజి ప్రొఫెసర్ స్వప్న, పీడియాట్రిక్ హెచ్ ఓ డి విజయ్ కుమార్, పీడియాట్రిక్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ మాధురి, ఆర్ ఎం ఓ లు నాగజ్యోతి, లాలూ ప్రసాద్ వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..





## ఉత్తమ పార్కు నిర్వహణ అవార్డుకు ఎంపికైన కాంగ్రెస్ నాయకురాలు బండి సుధ

### బండి రమేష్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన సుధ

**కూకట్‌పల్లి, నవంబర్ 20, (నవభూమి ప్రతినిధి) :** బాలాజీ నగర్ లోని మహిళా పార్కును స్థానికులకు అనుగుణంగా తీర్చిదిద్దినందుకు స్థానిక కాంగ్రెస్ నాయకురాలు బండి సుధకు నేషనల్ కాన్ఫరెన్స్ ఆఫ్ రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ సంస్థ ప్రతినిధులు ఉత్తమ పార్కు నిర్వహణ అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ను బుధవారం బాలానగర్ పార్టీ కార్యాలయంలో ఆమె మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం ఆమెను బండి రమేష్ అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరిన్ని పార్కుల నిర్వహణను చేపట్టి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాగిరెడ్డి, కుక్కల రమేష్, మధు గౌడ్, రమాదేవి, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ ఎమ్మెల్యే కమలాకర్ మాతృమూర్తి లక్ష్మీనర్సమ్మకు ఎంపీ వద్దిరాజు నివాళులు

**హైదరాబాద్, సెప్టెంబర్ 20, నవభూమి ప్రతినిధి:** రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తన ధర్మపత్ని విజయలక్ష్మీతో కలిసి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాతృమూర్తి స్వర్గీయ లక్ష్మీనర్సమ్మ చిత్రపటానికి పూలుజల్లి శ్రద్ధాంజలి ఘటించారు.కరీంనగర్ లోని గంగుల నివాసంలో బుధవారం లక్ష్మీనర్సమ్మ నెల మాసికం సందర్భంగా ఎంపీ రవిచంద్ర-విజయలక్ష్మీలు ఆమె చిత్రపటానికి పూలువేసి ఘనంగా నివాళులర్పించారు.







## ఎంపీ వద్దిరాజు మానుకోటలో బీఆర్ఎస్ ప్రముఖులతో కలిసి రోడ్డుపై బైఠాయింపు

**హైదరాబాద్, సెప్టెంబర్ 20, నవభూమి ప్రతినిధి:** భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర మహబూబాబాద్ ఏస్పీ క్యాంప్ కార్యాలయం ఎదుట పార్టీ ప్రముఖులతో కలిసి బుధవారం రాత్రి రోడ్డుపై బైఠాయించారు. రాష్ట్ర ప్రభుత్వం అవలంభిస్తున్న రైతు, ఎస్సీ, ఎస్టీ,బీసీ వ్యతిరేక విధానాలను నిరసిస్తూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావు గురువారం మహబూబాబాద్ లో తలపెట్టిన మహాధర్నాకు అనుమతివ్వాలంటూ ఎంపీ రవిచంద్ర ఎమ్మెల్సీలు తక్కళ్లపల్లి రవీందర్ రావు,సత్యవతి రాథోడ్, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి,మాజీ ఎంపీ మాలోతు కవిత తదితర ప్రముఖులతో కలిసి ఆందోళనకు దిగారు. మాజీ మంత్రి, ఎమ్మెల్యే, బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షులు కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరై మహాధర్నాకు మొదట అనుమతిస్తామని ఏస్పీ మాట ఇచ్చి ఇప్పుడు ముఖం చాటేస్తున్నారంటూ బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద పెట్టున నినాదాలిచ్చారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ శ్రేణులు"నశించాలి నశించాలి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అవలంభిస్తున్న రైతు, ఎస్సీ, ఎస్టీ,బీసీ,ప్రజా వ్యతిరేక విధానాలు నశించాలి","డౌన్ డౌన్ బీఆర్ఎస్ తలపెట్టిన మహాధర్నాకు అనుమతి స్తామని చెప్పి మాట ఏస్పీ డౌన్ డౌన్","జిందాబాద్ జిందాబాద్ బీఆర్ఎస్ జిందాబాద్","ఉపసంహరించాలి ఉపసంహరించాలి లగచర్లలో రైతులపై బనాయించిన అక్రమ కేసులను వెంటనే ఉపసంహరించాలి"వర్ధిల్లాల్లి వర్ధిల్లాల్లి కేసీఆర్ నాయకత్వం వర్ధిల్లాలి","అనుమతివ్వాలి అనుమతివ్వాలి కేటీఆర్ పాల్గొనే మహాధర్నాకు అనుమతివ్వాలి"అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ ఆందోళనలో మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్, జెడ్పీ మాజీ ఛైర్ పర్సన్ అంగోతు బింధు, బీఆర్ఎస్ నాయకులు రవికుమార్ నాయక్,యాకూబ్ రెడ్డిలతో పాటు పలువురు పార్టీ ప్రముఖులు,వందలాది మంది కార్యకర్తలు పాల్గొన్నారు.





# జర్నలిస్టులందరికీ సంక్షేమ పథకాలను అందించాలి: టీఎస్ జెయు

- జర్నలిస్ట్ సంక్షేమ పథకాలకు, అక్రిడేషన్ కార్డులకు లింకు పెట్టవద్దు
- ప్రభుత్వ ఆధ్వర్యంలో సంక్షేమ పథకాలు అమలు చేయాలి
- తెలంగాణ సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్ హరీష్ కుమార్‌కు టీఎస్‌జేయు ఆధ్వర్యంలో వినతి



**హైదరాబాద్,నవంబర్ 20,(నవభూమి న్యూస్):** జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులతో సంబంధం లేకుండా సంక్షేమ పథకాలను అందించాలని తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ (టీఎస్ జె యు) ఆధ్వర్యంలో బుధవారం తెలంగాణ సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్ హరీష్ కుమార్ కు సమర్పించిన వినతి పత్రంలో కోరారు. అన్ని జర్నలిస్ట్ యూనియన్లకు అక్రిడేషన్ కమిటీలో భాగస్వామ్యం కల్పించాలని వారు కోరారు. నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్ (ఇండియా) ఎన్ యుజె(ఐ) జాతీయ ఉపాధ్యక్షులు నారగౌని పురుషోత్తం, టీఎస్ జెయు రాష్ట్ర అధ్యక్షులు మెరుగు చంద్రమోహన్, ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్, కోశాధికారి పాపాని నాగరాజు, రాష్ట్ర నాయకులు క్రాంతికుమార్ లు కమిషనర్ ను కలిసి ఈ మేరకు వినతిపత్రం సమర్పించారు. తెలంగాణలో జర్నలిస్టుల రక్షణ కోసం ప్రత్యేక చట్టాన్ని రూపొందించి అమలు చేయాలని వారు కోరారు. జర్నలిస్టుల వృత్తి భద్రత, హక్కులను కాపాడడం ప్రభుత్వ బాధ్యతని వారు అన్నారు. జర్నలిస్టులపై జరుగుతున్న దాడులు, బెదిరింపులు వంటి అనేక సమస్యలను నివారించాలని వారు కోరారు. జర్నలిస్టుల భద్రతను సమర్థవంతంగా పరిరక్షించేందుకు జర్నలిస్టుల రక్షణ చట్టం తప్పనిసరిగా రూపొందించి అమలు చేయాలని కోరారు. ముఖ్యంగా జర్నలిస్టుల సంక్షేమ పథకాలకు అక్రిడిటేషన్ లింకును తీసివేయాలని, ప్రస్తుత పరిస్థితుల్లో అక్రిడిటేషన్ కార్డులు పొందని అనేక మంది జర్నలిస్టులు తమ వృత్తి సేవలను కొనసాగించడంలో తీవ్రమైన ఆర్థిక వృత్తిపరమైన సమస్యలను ఎదుర్కొంటున్నారని ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. జర్నలిస్టుల సంక్షేమ పథకాలు ప్రతి జర్నలిస్టుకు అదే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అదే విధంగా జర్నలిస్టులపై దాడుల నివారణ కోసం కమిటీలను నియమించాలని, బాధితులకు న్యాయం అందించడానికి రాష్ట్రంలోని అన్ని జిల్లాలు, రాష్ట్ర స్థాయిలో కమిటీలను పునరుద్ధరించాలని వారు కోరారు. జర్నలిస్టులకు ఇళ్ల, స్థలాలు కేటాయించడంలో ప్రస్తుత యూనియన్ల ఆధ్వర్యంలో నిర్వహించే సంఘాలకు మాత్రమే కాకుండా ప్రభుత్వం స్వయంగా జర్నలిస్టుల నుంచి దరఖాస్తులు స్వీకరించి ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరారు. అనేక సంవత్సరాలుగా చిన్న పత్రికలకు ఎంప్యానల్ మెంట్ జరగకపోవడం వల్ల చిన్న పత్రికల యజమానులు (వీరంతా జర్నలిస్టులే) తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వెంటనే చిన్న పత్రికలకు ఎంప్యానల్ మెంట్ చేయాలని వారు కోరారు. తెలంగాణ ప్రెస్ అండ్ మీడియా కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, చిన్న పత్రికలు, మీడియాకు ఆర్థిక సాయం అందించడానికి ప్రెస్ అండ్ మీడియా కార్పొరేషన్ ను ఏర్పాటు చేయాలని కోరారు. జర్నలిస్టుల ఆరోగ్య సంరక్షణ కోసం ప్రభుత్వం ప్రత్యేక ఆరోగ్య బీమా పథకం రూపొందించాలని వారు కోరారు. గత ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమానికి కోట్లాది రూపాయలు ఖర్చు పెట్టామని చెబుతున్నది ఈ నేపథ్యంలో జర్నలిస్టుల సంక్షేమానికి గత ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలపై సమగ్ర నివేదికతో శ్వేత పత్రం విడుదల చేయాలని వారు కోరారు. జర్నలిస్టుల వృత్తి నిర్వహణలో ఎన్నో సవాళ్లు ఎదుర్కొంటున్నారని, వార్తల సేకరణలో ప్రమాదకర పరిస్థితులు, ఆరోగ్య ప్రమాదాలు, వృత్తి సంబంధిత బెదిరింపులకు గురవుతున్నారని కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ నేపథ్యంలో జర్నలిస్టుల ఆరోగ్య భద్రత కాపాడడానికి ప్రత్యేక ఇన్సూరెన్స్ పథకాన్ని అమలు చేయాలన్నారు. ఈ పథకం ద్వారా జర్నలిస్టుల ఆసుపత్రి చికిత్సలు, ప్రమాద బీమా, ఆరోగ్య సంబంధిత సహాయాలు పొంద గలగాలని, జర్నలిస్టుల సురక్షిత భవిష్యత్తు కోసం ఈ చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఇందుకు కమిషనర్ సానుకూలంగా స్పందించినట్లు నాయకులు తెలిపారు. ఈ డిమాండ్లను కమిటీ దృష్టికి తీసుకువెళ్లి అమలు చేసేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారని వారు తెలిపారు.

## ముమ్మరంగా కొనసాగుతున్న ఇంటింటి కుటుంబ సర్వే





**మౌలాలి నవభూమి నవంబర్ 20:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే మౌలాలి డివిజన్ లో ముమ్మరంగా కొనసాగుతుంది. 138 డివిజన్ లో పలు కాలనీలలో దాదాపుగా పూర్తికానున్న నేపథ్యంలో బుధవారం హనుమాన్ నగర్ లో మౌలాలి డివిజన్ ప్రెసిడెంట్ పోతుల వినోద్ యాదవ్, ఆధ్వర్యంలో ఈ నెల లో ఇంటి ముందే స్టిక్కర్ వేసిన ఇండ్లకు వెళ్లి కుటుంబంలోని ప్రతి ఒక్కరి వివరాలు ఇవ్వాలని, వచ్చిన సిబ్బందితో సహాయపడాలని, ఆ సమాచారాన్ని పొందుపరుస్తున్నామని చెప్పారు. సర్వే ద్వారా సేకరించిన వివరాలను అనగా సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, ఉపాది, రాజకీయ, కుల వివరాలను ప్రతి కుటుంబం నుంచి సేకరించిన 57 కు పైగా అంశాల వివరాలు నమోదు చేస్తున్నామని సిబ్బంది-ఎన్యూమరేటర్లు తెలిపారు. తాము సేకరించిన వివరాలను ఎటువంటి పొరపాట్లు లేకుండా, ఉన్నతాధి కారుల ఆదేశాల మేరకు ఆన్ లైన్ లో నిర్దిష్ట సమయంలో నమోదు చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు మౌలాలి డివిజన్ ప్రసిడెంట్ పోతుల వినోద్ యాదవ్,మల్లేష్, నర్సిమా, జగదీశ్, భాను మరియు ఇతర కాంగ్రెస్ నేతలు తదితరులు పాల్గొన్నారు.

# 90,56,383 నివాసాలలో సమగ్ర ఇంటింటి సర్వే పూర్తి

హైదరాబాద్, నవంబర్ 20 , నవభూమి ప్రతినిధి: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్యా,ఉద్యోగ, రాజకీయ, కుల గణన రాష్ట్రంలో ముమ్మరంగా కొనసాగుతుంది నేటివరకు 90,56,383, నివాసాలలో సర్వే పూర్తి అయింది. ఈ సమగ్ర ఇంటింటి సర్వే లో మొత్తం 1 , 16 , 14 , 349 నివాసాలలో కాగానే, ఇందులో నేటివరకు 90.56,383 లక్షలలో నివాసాలను సర్వే పూర్తిచేసి 78 శాతం లక్ష్యం పూర్తిచేశారు. నేటి వరకు రాష్ట్రంలో ములుగు జిల్లా అత్యధికంగా 97.552 నివాసాలు సర్వే చేయాల్సి ఉండగా లక్ష్యంని మించి 98,080 నివాసాలను సర్వేచేసి 100.5 శాతం సాదించి మొదటి స్థానంలో నిలిచింది, జనగాం జిల్లా 99.9 శాతం,పూర్తిచేసి రెండో స్థానం లో నిలిచింది. నల్లగొండ 97.7 శాతం,తో తృతియ స్థానంలో వుంది. అదేవిధంగా కామరెడ్డి 93.3 శాతం, మంచిర్యాల 93.2శాతం, యాదాద్రి భువనగిరి 92.3 శాతం, నిజామాబాద్ 91శాతం రాజన్న సిరిసిల్ల 90.9శాతం జగిత్యాల 90.6శాతం 9 జిల్లాలో కుడా 90 శాతం పైగా సర్వేపూర్తి అయింది. జి.హెచ్.ఎంసీ పరిధి లో కూడ సర్వే ప్రక్రియ ఊపు అందుకుంది జిహెచ్ ఎంసీ పరిధి లో 25,05,517 నివాసాలు సర్వే చేయల్సి వుండగా నేటి వరకు 13,91,817 నివాసాలలో సర్వే పూర్తిచేసి 55.6 శాతం సాధించింది ఈ సర్వే కు ప్రజల నుండి మంచి స్పందన ఉందని అధికారులు వివరించారు. 52, 493 గ్రామీణ, 40 ,901 అర్బన్ బ్లాకులుగా మొత్తం 92 ,901 బ్లాకులుగా విభజించి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే జరుగుతోంది. ఈ సర్వే సకాలం లో పూర్తి చేసేవిధంగా జిల్లా ఇన్ చార్జ్ అధికారులు కలెక్టర్ లు ఎప్పటిప్పుడు సమిక్షించి తగిన చర్యలు తీసుకుటున్నారు.

## మున్సిపాలిటీలో మరుగుదొడ్లను ఉపయోగంలోకి తేవాలి

### కాంగ్రెస్ సేవా దళ్ మున్సిపల్ అధ్యక్షులు శ్యామ్‌లాల్

### మున్సిపల్ కమిషనర్‌కు కాంగ్రెస్ నాయకుల వినతి



ఇబ్రహీంపట్నం, నవంబర్ 20 (నవభూమి ప్రతినిధి):ప్రజల సౌకర్యార్థం నిర్మించిన మరుగుదొడ్లు నిర్వహణ లేక శిథిలావస్థకు చేరుకుంటున్నాయని, మరుగుదొడ్లను ఉపయోగంలోకి తీసుకురావాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇబ్రహీంపట్నం మున్సిపల్ కమిషనర్ కు బుధవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ సేవాదళ్ మున్సిపల్ అధ్యక్షులు శ్యామ్ లాల్ మాట్లాడుతూ మున్సిపలిటీ కార్యాలయంతో పక్కన, పోలీస్ స్టేషన్ సమీపంలో రెండు చోట్ల లక్షల రూపాయల ప్రజాధనం వెచ్చించి మరుగుదొడ్లు నిర్మించాలని చెప్పారు. వీటి నిర్వాహణను గాలికి వదిలేసి ఎప్పటికీ తాళం వేసి పెడుతున్నారని, దీంతో అవి శిథిలావస్థకు చేరుకుంటున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. మరుగుదొడ్లు వినియోగంలో లేక ప్రజలు బహిరంగ మూత్ర విసర్జనకు అలవాటు పడుతున్నారని అన్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి రెండుచోట్ల నిర్మించిన మరుగుదొడ్లను వినియోగంలోకి తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పెద్దగారి శ్రీకాంత్, చింతపట్ల కిరణ్, ముత్యాల సంతోష్, మహమ్మద్ సోహెల్, మహమ్మద్ అయాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ నియోజకవర్గం టీడీపీ అడ్ హాక్ కమిటీ సభ్యుడిగా డాక్టర్ అశోక్



ఉప్పల్, నవభూమి, నవంబర్ 20: ఉప్పల్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అడ్ హాక్ కమిటీ సభ్యుడిగా చిల్కానగర్ డివిజన్ కు చెందిన పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ అశోక్ నియమితులయ్యారు. ఈ మేరకు మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లా అడ్ హాక్ కమిటీ కన్వీనర్ కందికంటి అశోక్ కుమార్ గౌడ్ ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ అశోక్ మాట్లాడుతూ టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నియోజకవర్గంలో ముమ్మరంగా చేపట్టి పార్టీకి పునర్ వైభవం తీసుకొస్తామని ఆశాభావం వ్యక్తంచేశారు. పార్టీకి నియోజకవర్గంలో బలమైన క్యాడర్ ఉందని చెప్పారు. పార్టీ బలోపేతానికి తనవంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతలు కట్టబెట్టిన జిల్లా, రాష్ట్ర నాయకత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

### అధికారుల నిర్లక్ష్యం వల్లనే

## అక్రమ కట్టడాలు

- అవినీతి అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్
- శేరిలింగంపల్లి అసెంబ్లీ బిజెపి ఇన్చార్జ్ రవికుమార్ యాదవ్





శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, నవంబర్ 20: అధికారుల అవినీతి, నిర్లక్ష్యం వల్లనే శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలో వందలాది అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నాయని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ ఎం.రవికుమార్ యాదవ్ ఆరోపించారు. కొండాపూర్ డివిజన్ పరిధిలోని సిద్ధిక్ నగర్ లో 50 గజాల స్థలంలో ఐదు అంతస్తుల భవనాన్ని నిర్మించడం వల్ల ఈ ప్రమాదానికి దారితీసిందని అన్నారు. సిద్ధిక్ నగర్, అంజయ్య నగర్ లలో టౌన్ ప్లానింగ్ అధికారుల అండదండలతో చిన్న చిన్న స్థలాలలో ఆరేడు అంతస్తుల భవనాలను నిర్మించి హాస్టళ్లు, హోటళ్లకు భారీ మొత్తానికి అద్దకు ఇస్తున్నారని తెలిపారు. చిన్న ప్లాట్లలో భారీ భవనాలు నిర్మించడం వల్ల సరిపడా రోడ్లు, డ్రైనేజీ లేక ఎన్నో సంవత్సరాల నుండి స్థానికంగా ఉంటున్న ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. జిహెచ్ఎంసి టౌన్ ప్లానింగ్ అధికారులు ప్రజల ప్రాణాలను దృష్టిలో పెట్టుకొని అదనపు అంతస్తులు నిర్మించకుండా చర్యలు తీసుకోవాలన్నారు. హైడ్రా అధికారులు వెంటనే స్పందించి అక్రమ కట్టడాలను, నాణ్యత లేకుండా నిర్మించిన భవనాలను గుర్తించి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తగు చర్యలు తీసుకోవాలని హైడ్రా కమిషనర్, జిహెచ్ఎంసి అధికారులను కోరారు. ఇందులో భారతీయ జనతా పార్టీ నాయకులు ఆంజనేయులు సాగర్, సంతోష్, మన్యంకొండ, సరోజ రెడ్డి, మహేష్, బస్తీ నాయకులు ఉన్నారు.

## కంటోన్మెంట్ ఎగ్జిక్యూటివ్ అధికారి మధుకార్ నాయక్‌కు సన్మానం



కంటోన్మెంట్, నవభూమి ప్రతినిధి, నవంబర్ 20: సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డ్ ఎగ్జిక్యూటివ్ అధికారిగా బాధ్యతలు స్వీకరించి రెండేళ్లు పూర్తయి న సందర్భంగా కంటోన్మెంట్ బిఆర్ఎస్ నాయకులు సన్మానించి అభినంద నలు తెలిపారు . బుధవారం కంటోన్మెంట్ బోర్డ్ కార్యాలయంలో మధుకర్ డి నాయక్‌ను మర్యాదపూర్వకంగా బోయిన్పల్లి వ్యవసాయ మార్కె ట్ కమిటీ మాజీ చైర్మన్ టీ ఎన్ శ్రీధర్ శ్రీనివాస్, కంటోన్మెంట్ బోర్డ్ మాజీ సభ్యులు పి శ్యాం కుమార్ ల ప్రతినిధి బృందం మధుకర్ నాయక్ ను మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. నిరంతరము ప్రజలకు అందుబాటులో ఉండి ఆయన దృష్టికి వచ్చిన ప్రతి సమస్యను పరిష్కరించే అధికారిగా ప్రజల మద్దతు పొందాలని వారు కీర్తించారు . కార్యక్రమంలో నాయకులు పనస సంతోష్ , శ్రీనివాస్ రెడ్డి ఇతర నాయకుడు పాల్గొన్నారు

## మాగనూర్ ఘటనపై సీఎం సీరియస్?



హైదరాబాద్, సెప్టెంబర్ 20, నవభూమి ప్రతినిధి: నారాయణపేట జిల్లాలోని మాగనూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనం వికటించి విద్యార్థులు అస్వస్థతకు గురైన ఘటనపై ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధ్యులెవరైనా సరే వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ను ఆదేశించారు. నిర్లక్ష్యంగా వ్యవహరించినట్లు తేలితే సంబంధిత అధికారులను సస్పెండ్ చేయాలని కలెక్టర్ను ఆదేశించారు. ఈ సంఘటనలో అస్వస్థతకు గురైన విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. బాధిత విద్యార్థులకు వెంటనే మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ సంఘటనకు దారి తీసిన కారణాలపై వెంటనే విచారణ జరిపి, తనకు నివేదికను అందజేయాలని సీఎంవో అధికారులను సీఎం ఆదేశించారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకూడదని ముఖ్యమంత్రి హెచ్చరించారు. వెంటనే అన్ని జిల్లాల కలెక్టర్లను అప్రమత్తం చేశారు. విద్యార్థులకు పౌష్టికాహారం అందించే విషయంలో రాజీ పడేది లేదని, ఎక్కడైనా ఇలాంటి ఘటనలు జరిగితే బాధ్యులపై కఠినంగా వ్యవహరిస్తామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

## టైపు రైటింగ్ నేర్చుకోవడం ద్వారా ఉద్యోగాలు పొందవచ్చు

### రామయ్య టైప్ రైటింగ్ ఇన్ స్టిట్యూట్ నిర్వాహకులు మహేష్

### మోడల్ స్కూల్ విద్యార్థులకు టైపు రైటింగ్ పై అవగాహన







ఇబ్రహీంపట్నం, నవంబర్ 20 (నవభూమి ప్రతినిధి):టైపు రైటింగ్ నేర్చుకోవడం ద్వారా ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో అనేక ఉద్యోగాలు సాధించవచ్చని రామయ్య టైప్ రైటింగ్ ఇన్ స్టిట్యూట్ నిర్వాహకులు జి మహేష్ అన్నారు. స్టేట్ బోర్డ్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ నిర్వహిస్తున్నటువంటి టైపు రైటింగ్, షార్ట్ హ్యాండ్ పరీక్షలపై ఆరుట్ల మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ స్టీవినా సుప్రియ ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నంలోని రామయ్య టైపు ఇన్ స్టిట్యూట్ లో విద్యార్థులకు టైపు రైటింగ్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా టైప్ రైటింగ్ ఇన్ స్టిట్యూట్ నిర్వాహకులు జి మహేష్ మాట్లాడుతూ ప్రస్తుతం కంప్యూటర్ యుగంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నోటిఫికేషన్ లో టైపు రైటింగ్ యొక్క ఆవశ్యకత, టైపు రైటింగ్ సర్టిఫికేట్ తో ఉన్న ఉపయోగాలు గురించి వివరించారు. ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలలో ఉద్యోగాల కల్పనకు టైపు రైటింగ్ ఎంతో ఉపయోగపడుతుందని చెప్పారు. ఇందులో భాగంగా గత 15 సంవత్సరాల నుండి ఈ యొక్క ఇన్స్టిట్యూట్ నుండి టైప్ రైటింగ్, షార్ట్ హ్యాండ్ నేర్పిస్తున్నట్లు తెలిపారు. టైపు రైటింగ్ లో ప్రావీణ్యం సాధించిన ఎంతో మంది విద్యార్థులు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించారని చెప్పారు. విద్యార్థులు టైపు రైటింగ్ నేర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కంప్యూటర్ టీచర్ రామలత, అనురాధ, రాజవర్ధన్ రెడ్డి, టైపు రైటింగ్ విద్యార్థులు శ్రీను, సాయికుమార్, భరత్ కుమార్, భవాని, శిరీష, మౌనిక, భార్గవి, చరణ్, రాహుల్, అనిల్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలి

- అనుమతి లేని సెల్లార్లను మూసివేయాలి
- పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే గాంధీ



అర్ధరాత్రి వరకు సహాయక చర్యల్లో పాల్గొని బాధిత కుటుంబాలకు భరోసాను కల్పించిన ఆరెకపూడి గాంధీ

**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, నవంబర్ 20:** కొండాపూర్ డివిజన్ పరిధిలోని సిద్దిక్ నగర్ లో అకస్మాత్తుగా భవనం పక్కకు ఒరిగిన విషయం తెలియగానే పిఏసి చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ఘటనా స్థలానికి చేరుకున్నారు. జోనల్ కమిషనర్ ఆర్.ఉపేందర్ రెడ్డి, కార్పొరేటర్ హమీద్ పటేల్, జిహెచ్ఎంసి, డిఆర్ఎఫ్ అధికారులు, సిబ్బంది, పోలీసు అధికారులతో కలిసి పరిశీలించి అర్ధరాత్రి వరకు సహాయక చర్యల్లో పాల్గొని బాధిత కుటుంబాలకు భరోసాను కల్పించారు. ఈ సందర్భంగా పిఏసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ సెట్ బ్యాక్ వదలకుండా పక్కన సెల్లార్ తవ్వడం వల్లనే భవనం ఒక వైపు ఒరిగిందని తెలిపారు. అక్రమంగా తవ్విన సెల్లార్ లపై అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని, అనుమతి లేకుండా తీస్తున్న సెల్లర్లను వెంటనే నిలిపివేయాలని ఆదేశించారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలను తీసుకోవాలని, భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం కాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అక్రమ నిర్మాణాలు, అక్రమ సెల్లార్లు తవ్వే వారి విషయంలో ఎటువంటి ఉదాసీనత పాటించకూడదని, ఎంతటివారైనా ఉపేక్షించే ప్రసక్తే లేదని ఎమ్మెల్యే గాంధీ స్పష్టం చేశారు.
ఉద్యోగాలు ఇస్తామని మోసం చేసిన వ్యక్తిపై కేసు నమోదు

## మోసం చేసిన వ్యక్తి ఇంటి ముందు బాధితుల ఆందోళన

**కూకట్‌పల్లి, నవంబర్ 20, (నవభూమి ప్రతినిధి) :** విదేశాలలోని వివిధ కంపెనీలలో భారీ ప్యాకేజీలతో ఉద్యోగాలు ఇస్తామని ఓ వ్యక్తి మోసం చేసిన ఘటన కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో వెలుగులోకి వచ్చింది. కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని జయనగర్ లో సాఫ్ట్వేర్ ఉద్యోగాల కోసం ట్రైనింగ్ ఇవ్వడంతో పాటు విదేశాలలోని ఐటీ కంపెనీలలో భారీ ప్యాకేజీలతో జాబ్ ఇప్పిస్తామంటూ గంగరాజు అనే వ్యక్తి నిరుద్యోగులను నమ్మించాడు. ఆయనను నమ్మిన పలువురు ట్రైనింగ్ తీసుకున్నారు. అందుకోసం భారీగా డబ్బులు ముట్టచెప్పారు. ట్రైనింగ్ పూర్తి అయ్యి రెండేళు గడుస్తున్నా ఉద్యోగాలు ఇప్పించక పోవడంతో బాధితులు బుధవారం గంగరాజు ఇంటి ముందు ఆందోళనకు దిగారు. అప్పులు తెచ్చి మరీ తమ పిల్లలకు ట్రైనింగ్ ఇప్పిచ్చామని బాధితులు వాపోయారు. ఇంకొందరు డబ్బులు లేక ట్రైనింగ్ కోసం పర్సనల్ లోన్ యాప్స్ లోన్ తీసుకొని మరీ డబ్బులు చెల్లించామని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. డబ్బులు కట్టాలని లోన్ యాప్స్ వేధింపులు ఎక్కువ కావడంతో బాధితుడు ఆత్మహత్యకు యత్నించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. కాగా గంగరాజు పై ఇప్పటికే పోలీస్ స్టేషన్ లో సైతం కేసు నమోదు చేసినట్లు చెబుతున్నారు. ఐతే గంగరాజు పై చర్యలు తీసుకోవాలని బాధితులు గట్టిగా డిమాండ్ చేస్తున్నారు.



# మేడ్చల్ మెట్రో రైలును సాధిస్తాం

- ఓరుగంటి వెంకటేశ్వర్లు
- కండ్లకోయ గేట్‌వే ఐటీ పార్క్ నిర్మాణం భూమి పూజతో ప్రారంభం
- కైటియా అధ్యక్షుడు ఓరుగంటి వెంకటేశ్వర్లు యాదవ్ హాజరు



**కుత్బుల్లాపూర్-నవభూమి:** మేడ్చల్ మెట్రోరైల్ సాధన సమితి.కండ్లకోయ గేట్‌వే ఐటీ పార్క్ అభివృద్ధిలో ముఖ్యమైన మైలురాయిని దాటింది , భూమి పూజా కార్యక్రమం తర్వాత అధికారికంగా గ్రౌండ్‌వర్క్ ప్రారంభమైంది. తెలంగాణ ప్రభుత్వం సహకారంతో 2017 నుంచి ఈ ప్రాజెక్టుకు నిరంతర సహకారం కొనసాగుతున్న లాస్య ఇన్ఫోటెక్ మేనేజింగ్ డైరెక్టర్, కొంపల్లి ఐటీ ఎంటర్‌ప్రెన్యూర్స్ అసోసియేషన్ (కిటీఈఏ) వ్యవస్థాపక అధ్యక్షుడు ఓరుగంటి వెంకటేశ్వర్లు యాదవ్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.అనేక సంవత్సరాల నిరంతర నిరీక్షణ తర్వాత, తెలంగాణ ప్రభుత్వం కండ్లకోయలో వ

సువిశాలమైన 12 ఎకరాల స్థలాన్ని కేటాయించింది, ఇది 2022లో మాజీ ఐటీ మంత్రి కేటీఆర్ నేతృత్వంలో జరిగిన శంకుస్థాపన వేడుకతో ముగిసింది. అయితే ఈ ప్రయాణంలో స్పందన లేకపోవడంతో బాటు అడ్డంకులు ఎదురయ్యాయి. తెలంగాణ స్టేట్ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ టి ఎస్ ఐ ఐ సి జారీ చేసిన నిర్మాణ టెండర్ల కోసం భావి బిల్డర్లకు యాదవ్ మరియు అతని బృందం ఎంతగానో సహకరించారు. డిపార్ట్‌మెంట్ మరియు వివిధ ఐటీ పార్క్ డెవలపర్‌లతో నిరంతర సంభాషణలలో నిమగ్నమై ఉన్నారు. అంతిమంగా, బెంగళూరులో ఉన్న ప్రముఖ రియల్ ఎస్టేట్ డెవలపర్ ఎస్ఎంఎస్ ఇన్‌ఫ్రా, పబ్లిక్-ప్రైవేట్ పార్టనర్‌షిప్ (పీపీపీ) మోడల్‌లో ఈ ప్రాజెక్ట్‌నుప్రారంభించడానికిముందుకొచ్చింది.కండ్లకోయ గేట్‌వే ఐటీ పార్క్‌లో 30,000 ఉద్యోగాల కల్పన అంచనాతో, ఐటీ నివాస మరియు వాణిజ్య కార్యకలాపాల కోసం ప్రత్యేక బ్లాకులను కలిగి ఉంది. "ఈ ఐటి ప్రాజెక్ట్ నార్త్ ఐటి కారిడార్ అభివృద్ధిలో ఒక మైలురాయి మాత్రమేబీ ఇది ఈ ప్రాంతానికి పరివర్తనకు ప్రాతినిధ్యం వహిస్తుంది" అని ఓరుగంటి వెంకటేశ్వర్లు యాదవ్ అన్నారు.

ఈ అభివృద్ధితో పాటు, హైదరాబాద్ మెట్రో రైలు ప్రాజెక్టు 2వ దశ విస్తరణలో భాగంగా సుదీర్ఘకాలంగా ఎదురుచూస్తున్న మేడ్చల్ మెట్రో రైలును సాధించడంపై యాదవ్ విశ్వాసం వ్యక్తం చేశారు. మేడ్చల్ మెట్రో రైల్ సాధన సమితి, క్రియాశీల సభ్యునిగా, యాదవ్ విస్తృత ప్రచారానికి నాయకత్వం వహించారు, మేడ్చల్ మెట్రో రైలు కోసం 100,000 సంతకాలను సమీకరించాలనే ఆకాంక్షతో ఇప్పటి వరకు 20,000 సంతకాలను సేకరించారు. ఇంకా సంతకాల సేకరణ కొనసాగుతోంది.ఉత్తర హైదరాబాద్‌కు ఇది చాలా కీలకమైన సమయం అని యాదవ్ అన్నారు. "నగరం చుట్టుపక్కల 360-డిగ్రీల అభివృద్ధి చాలా అవసరం, మేడ్చల్ దాని పరిసర ప్రాంతాలలో కనెక్టివిటీ మొత్తం అభివృద్ధిని మెరుగుపరచడానికి ఐటీ పార్కులు మరియు మెట్రో రైలు సేవల స్థాపన అత్యవసరం. అభివృద్ధి కోసం తెలంగాణ ప్రభుత్వం ఈ అభివృద్ధికి ప్రాధాన్యతనివ్వాలని సంఘం సభ్యులు కోరుతున్నారు . మనం ముందుకు సాగుతున్నప్పుడు, కండ్లకోయ గేట్‌వే ఐటీ పార్క్ ఊహించిన మెట్రో రైలు ఉపాధి అవకాశాలను పెంపొందించడమే కాకుండా, హైదరాబాద్ ఉత్తర కారిడార్ ఆర్థిక ప్రకృతి దృశ్యాన్ని వేగవంతం చేయడంలో ఉత్ప్రేరకంగా కూడా పనిచేస్తాయి..



# గచ్చిబౌలిలో పక్కకు ఒరిగిన భవనం కూల్చివేత

- సిద్దిక్ నగర్‌లో త్రుటిలో తప్పిన పెను ప్రమాదం
- పక్క ప్లాట్ లో గుంతలు తవ్వడంతో నిర్మాణానికి పగుళ్లు
- భయంతో మూడో అంతస్తు నుంచి దూకిన వ్యక్తికి గాయాలు
- పరిశీలించిన ఎమ్మెల్యే, కార్పొరేటర్, జోనల్ కమిషనర్
- పక్క ప్లాట్ యజమాని యాసిన్ ఖాన్‌పై కేసు నమోదు




**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, నవంబర్ 20:** గచ్చిబౌలిలోని సిద్ధిక్‌నగర్‌లో ఐదు అంతస్తుల భవనం అకస్మాత్తుగా పక్కకు ఒరిగింది. భయాందోళనలకు గురైన నివాసితులు ప్రాణాలు అర చేతిలో పెట్టుకుని హడావుడిగా కిందకు దిగిపోయారు. భవనం కూలిపోతుందేమోననే భయంతో మూడో అంతస్తులో ఉన్న వ్యక్తి కిందకు దూకడంతో కాలు విరిగి పోయింది. విషయం తెలుసుకున్న పోలీసులు, జిహెచ్ఎంసి అధికారులు, సిబ్బంది, టిఆర్ఎస్ బృందం ఘటనా స్థలానికు చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. చుట్టు పక్కల భవనాల్లో నివసిస్తున్న వారందరినీ తక్షణమే ఖాళీ చేయించారు. శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ, కొండాపూర్ కార్పొరేటర్ హమీద్ పటేల్, స్థానిక నాయకులు అర్ధరాత్రి ఇక్కడికి చేరుకున్నారు. శేరిలింగంపల్లి జోనల్ కమీషనర్ ఆర్.ఉపేందర్ రెడ్డి ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని తెలుసుకుని తదుపరి చర్యలు చేపట్టారు. వివరాలలోకి వెళితే...
కొండాపూర్ డివిజన్ పరిధిలోని సిద్ధిక్ నగర్ లో గల ప్లాట్ నెంబర్ 1639 లోని 50 గజాల స్థలంలో యజమాని లక్ష్మణ్ రెండేళ్ల క్రితం ఎలాంటి అనుమతి లేకుండా అక్రమంగా ఐదు అంతస్తుల భవనం నిర్మించాడు. మొత్తం 10 ఫ్లాట్లు చేసి కిరాయికి ఇచ్చాడు. పక్క ప్లాట్ నెంబర్ 1605లో నిర్మాణం చేపట్టడానికి యాకుత్ పురాకు చెందిన యాసిన్ ఖాన్ అంజయ్య నగర్ కు చెందిన బిల్డర్ కల్వకోలు శీనుకు కాంట్రాక్ట్ ఇచ్చాడు. బిల్డర్ మూడు రోజుల క్రితం నిర్లక్ష్యంగా గుంతలు తవ్వడంతో ఈ భవనానికి ప్రమాదం ఏర్పడింది. మంగళవారం రాత్రి 8 గంటల సమయంలో అకస్మాత్తుగా భవనం పక్కకు ఒరిగిపోయి భారీ శబ్దం రావడంతో భయాందోళ నకు గురైన దాదాపు 40 మంది అద్దెదారులు కిందకు పరిగెత్తారు. విషయం తెలుసుకున్న జిహెచ్ఎంసి శేరిలింగంపల్లి సర్కిల్ అధికారులు, సిబ్బంది, డిఆర్ఎఫ్ బృందం రంగంలోకి దిగి రక్షణ చర్యలు చేపట్టారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే గాంధీ, స్థానిక కార్పొరేటర్ హమీద్ పటేల్ ఇక్కడికి చేరుకుని ఏర్పాట్లను పర్యవేక్షించారు. చుట్టుపక్కల భవనాల్లో ఉన్న నివాసితులను కూడా ఖాళీ చేయించారు.
బుధవారం ఉదయం హైడ్రాకు చెందిన బాహుబలి హైడ్రాలిక్ యంత్రం సహాయంతో చేపట్టిన కూల్చివేత పనులు అర్ధరాత్రి వరకు పూర్తయ్యాయి. పక్క ప్లాటులో అపార్టుమెంటు నిర్మించడానికి భవనాన్ని ఆనుకుని గుంతలు తవ్వడం వల్ల ప్రమాదం సంభవిం చిందని అన్నారు. సిద్ధిక్ నగర్, అంజయ్య నగర్ లలో 50, 100 గజాల స్థలంలో ఆరేడు అంతస్తుల భవనాలు నిర్మించారని, భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు. అధికారుల అవినీతి, అక్రమాల వల్లనే చిన్న సైజు ప్లాట్లలో భారీ అంతస్తులు నిర్మించారని శేరిలింగంపల్లి బిజెపి కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఎం.రవికుమార్ యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సిద్ధిక్ నగర్, అంజయ్య నగర్ లలో రెండు అంతస్తులకు అనుమతులు తీసుకుని ఆరేడు అంతస్తులు నిర్మిస్తున్నా సంబంధిత అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు తెలిపారు. టౌన్ ప్లానింగ్ అధికారులు, సిబ్బంది బిల్డర్ల వద్ద డబ్బులు తీసుకుని ఆరేడు అంతస్తులు కట్టుకోవడానికి సహకరిస్తున్నారని చెప్పారు. ఈ అక్రమ నిర్మాణాల వల్ల నీరు, డ్రైనేజీ, ట్రాఫిక్ సమస్యలు తీవ్రమైనాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే అక్రమ నిర్మాణాలను కూల్చివేసి అవినీతి అధికారులు, సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేశారు.

